# నా జ్ఞానికి మరో మెప్పు

భానుమూర్తి



రైల్వే డివిజనల్ ఆఫీసులో అనుకున్న పని కాలేదు. అప్పటికే రెండు గంటలయింది. ఎండ విపరీతంగా వుంది. బస్సు కోసం వెయిట్ చేసే ఓపిక లేదు. అదీగాక నేను ఇంటికి త్వరగా వెళ్లాల్సిన అవసరం కూడా వుంది. ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ, ఆటోనిపిలిచి ఎక్కి కూర్చున్నాను. సిగరెట్ దాటాక నా పర్మిషన్ తీసుకుంటూ, ఇంకో పాసింజర్ని ఎక్కించుకున్నాడు ఆటో అతను. ఆటో టాంక్‌బండ్ దాటుతోంది. నా కాలికింద ఏదో వస్తువు వున్నట్టుగా అనిపించి, కాలు ప్రక్కకు జరిపి చూశాను. అది పర్స్‌లాగ వుంది. ఎవరిదో? ఇంతకు ముందు ఆటో ఎక్కిన వాళ్లు మరచిపోయి వెళ్లారేమో? దాన్ని చేతిలోకి తీసుకుందామనుకున్నాను. ప్రక్కతను చూస్తాడేమో! అతను ఆటో నుండి బయటకు చూస్తున్నప్పుడు, మెల్లగా కాలి కింద పర్స్‌ను చేతిలోకి తీసుకున్నాను పర్స్ చాలా కాస్ట్లీగా వుంది. బరువుగా కూడా తోచింది. దాంట్లో డబ్బు బాగా వుండి వున్నట్టుంది అనుకున్నాను. అది ఆటో డ్రైవర్‌కు యిచ్చివేస్తే! ఎందుకు? అనిపించింది. వెంటనే ప్రక్కతను చూడకుండా జేబులోకి నెట్టేశాను. పాపం ఎవరు పోగొట్టుకున్నారో! అనుకుంటూండగానే విజయనగర్ కాలనీ వచ్చేసింది. ఆటో అతనికి డబ్బులిచ్చేసి క్రిందకు దిగాను. జేబులో వున్న పర్స్‌లో ఏముందో! ఎంత డబ్బుందో అన్న ఆతృత ఎక్కువయింది నాలో. అక్కడ ప్రక్కనే వున్న హోటల్లోకి దూరి ఓమూలగా కూర్చున్నాను సర్వర్‌కు కాఫీ ఆర్డరిచ్చాను. మెల్లగా జేబునుండి పర్స్ తీసి చూశాను ఇంతా వెదికితే అందులో ఏమీలేదు. ఏవో రశీదులు కట్ట మాత్రం వుంది. పర్స్‌మీద యజమాని అడ్రెస్ వుంది. ఆశ్చర్యం — అతనుండేది శాంతినగర్ లోనే! అడ్రెస్ మూలంగా అతను డివిజనల్ ఆఫీసులోనే పని చేస్తున్నట్టు తెలిసింది. ఒక పని గురించి నెలరోజుల నుండి డివిజనల్ ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాను కాని నా పని కావటంలేదు ఇప్పుడు ఈ పర్స్ సొంతదారుడు నాకు కావల్సిన సెక్షన్‌లోనే వున్నాడు. ముఖ్యమైన స్థానంలో వున్నాడు కూడ. అతనివల్ల నా పని అవుతుంది ఇలా తనకు ఈ పర్స్ దొరికిందని చెబుతూ అది అతనికి అప్పగించి, అలాగే నా పరిచయం కూడ చేసుకుంటే... ఇది చూస్తుంటే నాకు అయిదేళ్ళ క్రితం జరిగిన ఓ సంఘటన గుర్తుకొచ్చింది.. ఆరోజు నేను హైద్రాబాద్‌నుండి మద్రాస్ వెళుతున్నాను. అక్కడ ఓ కంపెనీలో సేల్స్ రిప్రెజెంటేటివ్ జాబ్ కోసం ఇంటర్వ్యూ అక్కడి ఇంటర్వ్యూ బాగానే అటెండ్ చేసాను. టి నగర్‌లో మావాళ్ళుంటే అక్కడే రెండు రోజులు మకాం చేసి మద్రాసంతా చూసుకుని తిరుగు ప్రయాణం కట్టాను మద్రాస్ ఎక్స్‌ప్రెస్ నెల్లూరు దాటాక బెర్త్ మీద పడుకుని నిద్రపోయాను. బాగ అలసి పోవడంచేత నిద్ర బాగానే పట్టింది. ఆఖరికి కాజీపేట దాటేంతరువాత మెలుకువ వచ్చింది.. సికింద్రాబాద్ స్టేషన్‌లో దిగి టీ కూడ తాగాను...

ఇంటికి వెళ్ళాక, ఆ రాత్రి ఏదో కావల్సి వచ్చి బ్రీఫ్‌కేస్ తెరిచి చూసాను. దాంట్లో నా ఒరిజినల్ సర్టిఫికేట్స్ పెట్టి వుంచుకున్న బ్యాగ్ కనుపించలేదు ! తల తిరిగిపోయింది. అవిపోతే యింకేముంది, నా బ్రతుకు నాశనమయినట్టే. ఎన్ని యిబ్బందులోపడి చదువుకున్న శ్రమ ఫలితం. ఎన్నో ఆశలు పెట్టుకున్న అవి కనిపించకపోవటంతో నాకు గాభరా



పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి ప్రసన్నవచ్చ మరియు రంగురంగుల జపమాలలు, శిలాజిత్, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, సరిగాను ... పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A M.) SONEPAT.131001

తెలుగు పుస్తకాలు

| | | |
|---|---|---|
| కాశీరామేశ్వర మజిలీ కథలు | రూ. | 15/- |
| గృహ వైద్యదీపిక 250 రోగాలకి | రూ. | 10/- |
| కొక్కోకము (కామసూత్రాలు) | రూ. | 10/- |
| అనుభవ వైద్యం అన్ని రోగాలకి | రూ. | 20/- |
| దర్శక మర్మాలు (కుబేర వశి ...) | రూ. | 15/- |
| టైలరింగ్ బుక్ (బొమ్మలతో) | రూ. | 15/- |

4 పుస్తకములకు పోస్టేజి ఉచితం

ఉషా బుక్ సెంటర్

గాంధీనగర్, తాడేపల్లిగూడెం - 1 (A. P.)




# నాణేనికి మరోవేపు

చిత్తింది. అసలు ప్రక్కన పెట్టిన బెర్త్ మీదే మరచిపోయానా? లేక బ్రీఫ్‌కేస్ ముందే చివరయినా కొట్టేశారా? అయినా నా వరిజినల్స్ తీసుకుని వాళ్ళేం చేసుకుంటారు. వరిజినల్స్ కూడ అమ్ముకునే, కొనుక్కునే ప్రబుద్ధులు వుంటారని విన్నాను... ఇప్పుడేం చేయాలి? అదీగాక ఇంకో పదిహేనురోజుల్లో వైజాగ్‌లో మరో ఇంటర్వ్యూకు కూడ అటెండ్ కావల్సి వుంది. నాకు పిచ్చిపట్టినట్లయింది... ఇప్పుడు నా కర్తవ్యమేమిటి? ఆ సర్టిఫికేట్స్ మీదే నా బ్రతుకు ఆధారపడి వుంది. ఎలాగ? ఏంచేయాలి? ఏమీ బోధపడలేదు.

డూప్లికేట్స్ సులభంగా దొరుకుతాయా? ప్రస్తుతం అటెండ్ కావల్సిన ఇంటర్వ్యూ గతేంటి? దానిమీద ఎన్నో ఆశలు పెట్టుకొని కూర్చున్నానే. ఇలాంటి ఆలోచనలతో నాలుగు రోజులు పిచ్చిపట్టిన వాడిలా తిరిగాను. అయిదో రోజు పోస్ట్ మాన్ కనిపించి, నాకేదో రిజిస్టర్ లెటర్ వుందంటూ అందించాడు. కవరు బరువుగా వుంది. ఎక్కడ్నుంచి— ఏదైనా సెలక్షన్ గురించా. కవరు చించి చూశాను నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను! ఎగిరి గంతేసినంత పనిచేశాను. ఇన్ని రోజుల నా మనోవ్యధకు కారణమైన నా వరిజినల్ సర్టిఫికెట్స్ నాకు దొరికాయి. నా కష్టార్జితం నాకు లభ్యమయింది. ఎంతో సంతోషమయింది వాటితోపాటు ఓ లెటర్ కూడా వుంది. అది వరంగల్నుండి వ్రాసింది. నా సర్టిఫికేట్స్ బ్యాగ్‌తో పాటు అతనికి దొరికాయట. పంపిస్తున్నట్టుగా వ్రాశాడు. బ్యాగ్ అతని దగ్గరే వుంచుకున్నట్లు, ఎప్పుడయినా కలుసుకున్నప్పుడు వస్తువెపుతా నన్నట్టుగా వ్రాశాడు. అతని అడ్రస్ కూడా యిచ్చాడు... ఆ తరువాత నేను ఒకసారి పర్సనల్‌గా అక్కడికి వెళ్ళి అతన్ని కలుసుకుని థాంక్స్ చెప్పి వచ్చాను. ఆ తర్వాత నేను కలవబోతుంటూ వచ్చిన వైజాగ్ ఇంటర్వ్యూలో సెలక్టు కావటం, ట్రాన్స్‌ఫర్ చేయించుకుని హైద్రాబాద్ రావటం జరిగాయి... అతన్ని మాత్రం మరచిపోలేదు మా మధ్య స్నేహం అభివృద్ధి చెందింది. తరచూ లెటర్స్ వ్రాసుకుంటూ వుండేవాళ్ళం. అతని వుద్యోగ విషయంలో నేను హెల్ప్ చేయడం కూడా జరిగింది.

నాకు డివిజనల్ ఆఫీసులో పనివుండటం, దానికి సంబంధించిన వ్యక్తి పర్స్ దొరకటం విచిత్రంగానే వుంది. పర్స్ అతనికి వప్పగించి అలాగే నా పని పూర్తి కావించుకుందామన్న వుద్దేశ్యం నాలో లేకపోలేదు. ముఖ్యమైన పని ఉండటం వల్ల ఆ రోజు అతని ఆ డెస్కు వెళ్ళలేకపోయాను. మరునాడు ఆదివారం. తీరిగ్గా షేవింగ్, స్నానం ముగించుకుని, శాంతినగర్ బయలుదేరాను. ఇంటినంబరూ అదీ వుండటం వల్ల ఇల్లు కనుక్కోవటం అంత కష్టమేం కాలేదు...

వెళ్ళేసరికి, మధ్యవయస్కుడు ఒకాయన బయట వరండాలో పేపర్ చదువుతూ కూర్చున్నాడు. గేట్ తీసుకుని లోనికివెళ్ళాను.

''మధుసూదనరావు గారిల్లు ఇదేనాండి'' అని అడిగాను.

అవునన్నట్టుగా తలూపాడు.

''ఇంట్లో వున్నారా'' అడిగాను.

''నేనే మధుసూదనరావుని—ఏంకావాలి?'' అన్నాడు.

విషయం వివరించాను.

ఆయన ప్రక్కనున్న కుర్చీ చూపిస్తూ, కూర్చోమన్నాడు.

కూర్చున్నాను.

అంతా చెప్పి పర్స్ ఆయనచేతి కిచ్చాను

పర్స్ అందుకుని దాంట్లోవున్న రశీదులు చూసుకుంటూ, ''దీంట్లో ఓ వందరూపాయల నోటుండాలే'' అన్నాడు.

నా గుండెల్లో రాయిపడింది.

నోటమాట రాలేదు

ఇంతలో ఇంట్లోంచి ఇద్దరాడవాళ్ళు, ఒక మగతను అక్కడకొచ్చారు.

అతను మళ్ళీ అదే అడిగాడు.

అందరి కళ్ళూ నన్ను అనుమానంగా చూస్తున్నాయ్

తల తీసేసినంత పనయింది.

జరిగింది వివరించి అక్కడ్నుంచి బయటపడేసరికి నా తల వేడెక్కింది.

ఎంత చెప్పినా ఆయన అనుమానం మాత్రం అలాగే వుండిపోయినట్టుంది—ఎందుచేతంటే; ఆ తరువాత నా పని గురించి డివిజనల్ ఆఫీసుకు వెళ్ళినప్పుడల్లా, అతను నన్ను అదోలా చూసేవాడు— ఈ సంఘటన జరిగుండకపోతే నా పని ఎప్పుడో అయుండేదే! కాని అది యిప్పటివరకూ జరగలేదు. అదీ విచిత్రం!